మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 26 జూన్ 2024 పేజీలు 8

## అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు

# పూర్వ ప్రాథమిక విద్య అందించాలి

**- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ**




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్,, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ మాట్లాడుతూ, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు దోహదపడే విధంగా పౌష్టికాహారం అందజేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోషక లోపం ఉన్న పిల్లలకు అదనంగా బాలామృతం అందిస్తున్నామని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, పిల్లలు సాధారణ స్థితికి చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, డి డబ్ల్యు ఓ కే రాజేశ్వరి, సిడిపిఓలు, సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అనే నేను..





**- పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు**
**- మొదటిసారి డికె అరుణ - మూడోసారి డా॥ మల్లు రవి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన యంపిలు మంగళవారం పార్లమెంట్‌లో పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్ లోక్‌సభ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. డికె అరుణ తెలుగులో దైవ సాక్షిగా ప్రమాణం చేయగా, డా॥ మల్లురవి రాజ్యాంగం సాక్షిగా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ ప్రొటెం స్పీకర్ రాధామోహన్ సింగ్ ఎంపిలచే ప్రమాణ స్వీకారం చేయించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా గెలుపొందిన డికె అరుణ పార్లమెంట్‌లో అడుగుపెట్టి మొదటిసారిగా ప్రమాణం చేశారు. ఈమె గతంలో రెండు సార్లు ఈ స్థానం నుండి ఎంపిగా పోటీచేసి ఓడిపోయారు. తాజాగా బిజెపి నుండి గెలుపొందడంతో ప్రమాణం చేశారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ ఎస్సి రిజర్వు నియోజకవర్గం నుండి గతంలో రెండు సార్లు యంపిగా పోటీ చేసి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి డా॥ మల్లురవి తిరిగి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. మంగళవారం నాటి పదవి ప్రమాణ స్వీకారం డా॥ మల్లు రవికి మూడవ సారిగా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా వెనుకబడిన ప్రాంతం అయిన మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ హెూదా, కేంద్రంలో రాష్ట్రానికి రావలసిన

మిగతా 2లో

## కొడంగల్‌లోని పాఠశాలలు

# రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

**- విధులు నిర్లక్ష్యం చేసిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాల పాఠశాలలకు ఆదర్శ%శీ%గా ఉండాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను చూసి మిగతా జిల్లాలోని పాఠశాలల రూపు రేఖలు మారాలన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించి ఆ పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మౌలిక వసతి కల్పన పనులను పర్యవేక్షించారు. నిర్మాణ పనులు పూర్తి అయిన వెంటనే పాఠశాలకు రంగులు వేయాలని, ప్లే గ్రౌండ్ సామాగ్రిని ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూనిఫామ్ లను పంపిణీ చేశారా లేదా అని తెలుసుకున్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలన్ని తిరిగారు. ఆ పాఠశాల హెచ్‌ఎం ఉపాధ్యాయుల కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలతో సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ చెప్పారు. అలాగే పంచాయతీ కార్యదర్శి తో గ్రామ ప్రొఫైల్ ను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్లాని టేషన్ వివరాలపై ఆరా తీశారు. గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డ్స్ ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు. తర్వాత కలెక్టర్ పక్కనే ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించి కేంద్రంలో ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. కేంద్రంలో శ్వాస అనే చిన్నారి ఆంగ్ల పద్యాన్ని చెప్పడంతో కలెక్టర్ ఆ చిన్నారిని అభినందించారు. అంగన్వాడి కేంద్రం శిథిలావస్థలో ఉందని, కేంద్రాన్ని మార్చాలని అంగన్వాడి కార్యకర్తతో పాటు గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. అంగన్వాడి కేంద్ర%శీ% స్థితిని చూసి కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్ వైజర్ ను పిలిపించాలని ఎంపీడీవోను ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధం సరిగా లేదని,

మిగతా 2లో







# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఏ.ఎన్.ఎంలు, ఆశాలతో తరచూ సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. మంగళవారం పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ ఎంతమంది అన్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఫార్మసీ స్టోర్‌ను పరిశీలించారు. అత్యవసరమందులనిల్వలు సరిగ్గా నిర్వహించాలని సూచించారు.ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో చేస్తున్న పరీక్షలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల రిపోర్టులు సకాలంలో అందజేయాలని సూచించారు. ల్యాబ్‌లో పరీక్షలు చేయువిధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు.

**ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి :**

ధరణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టర్ పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయానికి సందర్శించారు. ధరణి రిజిస్ట్రేషన్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై ధరణిలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి, ఎంపీడిఓ, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనే నేను..

**(మొదటి పేజీ తరువాయి)**

నిధుల వాటాలో పాలమూరుకు ప్రాధాన్యత, వికారాబాద్-కృష్ణ రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు, కేంద్రీయ విద్యాలయాలు, నారాయణపేట సైనిక్‌స్కూల్ మంజూరు, జాతీయ రహదారులకు ప్రత్యేక నిధులు, మహబూబ్‌నగర్-చించోళి, మహబూబ్‌నగర్- రాయిచూర్ జాతీయ రహదారి పనులు వేగవంతం కోసం నిధులు, ఇక్కడి సాగునీటి ప్రాజెక్టులకు నిధులు తదితర అంశాలపై ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు ఎంపిలపై బాధ్యత పెట్టి ఇక్కడి ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతం నుండి కేంద్ర మంత్రులుగా ఎన్నికైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్‌లు మహబూబ్‌నగర్ జిల్లాతో ఎంతో అనుబంధం ఉంది. రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన సమయంలో ఇరువురు కేంద్ర మంత్రులు ఈ జిల్లా నుండే పాదయాత్ర చేసిన సమయంలో ఉమ్మడి జిల్లాలోని సమస్యలు కేంద్ర మంత్రులకు స్పష్టంగా తెలుసు. వారు కూడా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## తై బజార్ వేలం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ సుదర్శన్ స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ కార్యదర్శి సాయన్న ఆధ్వర్యంలో తైబజార్ వేలంపాట వేయడం జరిగింది ఈ వేలం పాటలో పల్లె అరవింద్ తొమ్మిది లక్షల పదహారువేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది ఈ సందర్భంగా కార్యదర్శి సాయన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తైబజార్ వేలం వేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కార్యదర్శి సాయి అన్న మాట్లాడుతూ ఈ సంవత్సరం తొమ్మిది లక్షల పదహారువేల రూపాయలకు వేలంపాట జరిగింది గత సంవత్సరంలో 10 లక్షలకు పోవడం జరిగింది పోయిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం తక్కువ పోవడం జరిగిందనీ కార్యదర్శి సాయన్న అన్నారు అదేవిధంగా కూరగాయల సంత పోయిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం తక్కువగా పోవడం జరిగిందని కాబట్టి ఈ నివేదికలు పై అధికారులకు పంపి తై బజార్ వేలం ఫైనల్ చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ స్థానిక ఎంపిటిసి మహమ్మద్ గౌస్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం : ఏడిఈ సయ్యద్ చిన్న మబ్బులు

**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** 26.06.2024 బుధవారం నాడు 132%ఖు౦% అలంపూర్ సబ్-స్టేషన్ నుండి వచ్చు 33%ఖు౦% అలంపూర్ క్రాస్ రోడ్డు మరియు 33%ఖు౦% ఉండవెల్లి ఫీడర్లకు మధ్య అనుసంధానం చేసే లైను మరమ్మత్తు కొరకు అలంపూర్ చౌరస్తా 33%ఖు౦% లైనులో 33%ఖు౦ ాబాదీ ాణెఔజన% ఏర్పాటు చేయటం జరుగుతుంది. కావున అలంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్ కు ఉదయం 07:00 నుండి మధ్యాహ్నం 10:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. కావున అలంపూర్ చౌరస్తా సబ్ స్టేషన్ పరిధి లోని అలంపూర్ చౌరస్తా, పుల్లూరు, కలుగొట్ల %ఐ% మిన్నిపాడు గ్రామాలకు మరియు కొన్ని %ఋ% సర్వీసులకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాం. కావున విద్యుత్ వినియోగదారులందరూ పైవిషయాన్ని గమనించి సహకరించగలరు.

## గంజాయి అమ్మే వృద్ధుడు పట్టివేత, సరఫరా చేయడం పై కలకలం





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రం లో గంజాయి అమ్మే వృద్ధుని మంగళవారం సాయంత్రం పట్టు కోవడం జరిగింది.స్థానిక ఎస్ఐ తిరుపతి రెడ్డి కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎద్దుల చింతలయ్య 78 (సం) గల వృద్ధుడు గ్రామంలో కూలీ పనులు చేసు కుంటూ ఉన్నాడు ,అతను గతంలో శ్రీశైలం వెళ్ళినప్పుడు అక్కడ ఒక సాధువు గంజాయి విత్తనాలు ఇవ్వడంతో, ఆ విత్తనాలు తెచ్చి తన ఇంటి వద్ద వేసి చెట్లను పెంచడం చేశాడు. అలాగే గంజాయిని చిన్న చిన్నగా అమ్మడం మొదలు పెట్టి అదే తన వృత్తిగా మార్చుకున్నారు, దీంతో చుట్టుపక్కల వారి సమాచారం మేరకు పోలీసులకు తెలవడంతో, చింతలయ్య ఇంటిపై దాడి చేయగా ఇంటిముందు గంజాయి చెట్లు నిందితుడి ఇంట్లో గంజాయి దొరకడం జరిగింది. దీంతో గ్రామంలో ఒక్కసారిగా కలకలం రేపింది. గంజాయి నిందితులపై కేసు నమోదు చేసి దీని వెనక ఎవరెవరు ఉన్నరో దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తిరుపతిరెడ్డి తెలిపారు.

# ఒండ్రు మట్టి వాహనాలను అడ్డుకున్న సిపూర్ గ్రామస్తులు

## - ఓవర్ లోడ్ ఒండ్రు మట్టి వాహనాలకు దెబ్బతిన్న రహదారి





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామ పరిధిలో ఉన్నటువంటి చెరువులో నుంచి అక్రమంగా ఒండ్రు మట్టిని తరలిస్తున్న దళారులు. గత మూడు రోజుల నుండి రాయకోటి చెరువు నుండి ఇటుక బట్టీలకు అక్రమంగా ఒండ్రు మట్టిని భారత్ బెంచ్ వాహనాలతో తరలించడం జరుగుతుంది. ఈ ఒండ్రు మట్టిని రాయికోడు గ్రామం మీద నుండి సీపూర్ మరియు కల్వల గ్రామం మీద ఇటుక బట్టీలకు భారత్ బెంచ్ వాహనాలలో ఓవర్‌లోడ్‌తో తరలించడంతో రహదారులు పాడైపోతున్నాయని సిపూర్ గ్రామస్తులు ఆగ్ర వ్యక్తం చేశారు. ఒండ్రు మట్టిని వాహనాలలో 50 టన్నులకు మించి తరలిస్తుండడంతో రహదారులు దెబ్బతిని పోతున్నాయని సిపూర్ గ్రామస్తులు వాహనాలను అడ్డుకోవడం జరిగింది. అదేవిధంగా ఇష్టానుసారంగా ఒండ్రు మట్టిని తరలిస్తుండడంతో గ్రామాలలో దుమ్ము ధూళితో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. రహదారులకు వాటర్ ట్యాంకీలతో వాటర్ పట్టకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నందున అధికారులు గ్రహించి ఒండ్రు మట్టి నీ తరలించకుండా చర్యలు తీసుకోవాలని సిపూరు గ్రామస్తులు కోరారు.

# రైస్ మిల్లర్లు ఎఫ్.సీ.ఐ కి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రైస్ మిల్లర్లు ఎఫ్.సీ.ఐ కి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి శివారులోని రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడౌన్, పెద్దమందడి మండలం వీరాయ పల్లిలో ఉన్న మల్లిఖార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మిల్లులలో రికార్డులను తనిఖీ చేశారు. రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంతమేర ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిట్యాల గోడౌన్ లో ఎస్.పీ.ఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఖరీఫ్ 2023-24 సీజన్ కి గాను గత మార్చి నుంచి నేటికీ 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందని, మిగతా 43 ఏసీకేల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లింగ్ విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని, మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని అన్నారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌర సరఫరాల కార్పోరేషన్ మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటీ నంద కిషోర్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా పల్లెమోని గుడిసెలోబోనాలు పండుగ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఉబ్బ డి తండా గ్రామపంచాయతీ లోని పల్లెమోని గుడిసెలో గ్రామస్తులు బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. అంతకుముందు గ్రామ దేవత అయిన పోచమ్మ దేవతకు బోనాలతో ఊరేగింపు తీసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పల్లెమోని సత్యనారాయణ, నర్సింలు, శివ ,కృష్ణయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

కలెక్టర్ వస్తున్నారని తెలిసి కూడా పారిశుద్ధ సేవలు మెరుగుపరచకపో వడంపై ఎంపీ ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు కలెక్టర్ గ్రామ శివారులోని క్రీడా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో నే అంగన్వాడి కొత్త భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కాగా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గతంలో అమ్మిన భూమికి మళ్లీ డబ్బులు అడుగుతూ భయపెట్టిస్తున్నారని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఆ తర్వాత కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో దాదాపు 800 కు పైగా విద్యార్థులు ఉన్నారని తెలుసుకున్న కలెక్టర్ ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 800 మంది ఉన్న పాఠశాలలో ఏమేమి మౌలిక వసతులు కల్పించారని హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు లేవని హెచ్ఎం కలెక్టర్ కు తెలిపారు. ఒక ఉన్నత పాఠశాలలో ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండడం గొప్ప విషయమని, పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలన్ని కల్పించాలని ఎంపీడీవో, ఏఈని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను బట్టితాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో కొనసాగుతున్న డిజిటల్ క్లాసును కలెక్టర్ పర్యవేక్షించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి తరగతుల నిర్వహణ ఎలా సాగుతుందని, రోజు వారీ షెడ్యూలు ఏమిటి అని విద్యార్థులను అడిగారు. ఈ జిల్లా నుంచి ఇద్దరు ఐఏఎస్‌లుగా ఉన్నారని, మీరు కూడా ఐఏఎస్ లుగా ఎంపిక కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలకు కావలసిన అన్నిరకాల వసతులు, ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు.కానీఎంత చేసిన, ఏం చేసినా, కష్టపడి చదవాల్సింది మీరేనని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఇంతమంది విద్యార్థుల సంఖ్య ఉన్న ఈ పాఠశాల అభివృద్ధికి, ఉత్తీర్ణత శాతం పెంచడానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇంతమంది విద్యార్థులలో 10 జీపీఏ, 9 ప్లస్ జిపిఏ సాధిస్తామనే పట్టుదలతో ఎంతమంది ఉన్నారో చేతులు లేపాలని కలెక్టర్ కోరగా, తరగతి గదిలోని సగానికి పైగా విద్యార్థులు చేతులు లేపడంతో ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ.. ఇదే పట్టుదలను పదో తరగతి పరీక్షల వరకు చూపి విద్యాపరంగా జిల్లా ర్యాంకును మరింత మెరుగుపరిచేందుకు ప్రయత్నించాలని విద్యార్థులకు ఆమె సూచించారు. తానుమళ్లీఈ పాఠశాలకు వస్తానని, పాఠశాల పరీక్షా ఫలితాలు మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. చివరగా కలెక్టర్ పాఠశాల హెచ్ఎంతో మాట్లాడుతూ ఇంతమంది విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాల సీఎం జిల్లాలో ఉండడం గర్వకారణమని, దానికి తగినట్టు పరీక్ష ఫలితాలు కూడా ఉండేలా చూడాలని హెచ్ఎం కు సూచించారు. సాయంత్రంలోగా సబ్జెక్టుల వారిగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి తనకు నివేదిక ఇస్తే, పదో తరగతి పరీక్ష ఫలితాల మెరుగుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని తాను సూచనలు, సలహాలు చేస్తానని కలెక్టర్ హెచ్ఎం కు తెలిపారు. విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతో పాటు జిల్లా, రాష్ట్ర చరిత్ర కూడా తెలపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అన్ని అంశాలపై ప్రణాళికతో కూడిన నివేదికను తనకు ఇవ్వాలని కలెక్టర్ హెచ్ఎంను ఆదేశించారు. చివరగా కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని పీహెచ్ సి, సి.హెచ్.సి ని పరిశీలించారు. సిహెచ్ సి లో ఔట్ పేషెంట్ ఇన్ పేషెంట్ ఎంతమంది ఉంటారని,? డ్యూటీ డాక్టర్ ఎవరున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని సాధారణ కాన్పులు జరుగుతాయని అక్కడ నర్సును అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రం లోని రక్తపరీక్ష గదిని, ల్యాబ్ ను, ఆరోగ్య మిత్ర వార్డును, క్యాజువాలిటీ గదితో పాటు డ్రగ్ స్టోర్ గదిని పరిశీలించారు. కాల పరిమితి ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదని అక్కడ సిబ్బందికి ఆదేశించారు. ఇప్పటిదాకా రోగులకు డ్రగ్ స్టోర్ నుంచి ఇచ్చిన మందుల రిజిస్టర్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. తర్వాత ఆమె ఆస్పత్రిలోని బర్త్ యూనిట్ గదిని పరిశీలించారు. అయితే జిల్లా కలెక్టర్ ఆస్పత్రికి వచ్చిందని తెలుసుకున్న అక్కడి రోగులు, రోగుల బంధువులు కలెక్టర్‌ను కలిసి ఆస్పత్రి నిర్వహణ అధ్వానంగా ఉందని, అసలు ఆస్పత్రిలో వైద్యులు లేనే లేరని, వైద్యులు లేని కారణంగా గతంలో ఒకరిద్దరు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, ప్రతి చిన్నదానికి నారాయణపేట ఆసుపత్రికి రెఫర్ చేస్తారని, ఇక్కడున్న స్కానింగ్ యంత్రాన్ని(సెంటర్ ను) మక్తల్ ఆస్పత్రికి తరలించారని అక్కడున్న రోగుల బంధువులు, కొంతమంది గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన కలెక్టర్ త్వరలోనే మద్దూరు పీహెచ్సీ, సిహెచ్‌సి పనితీరును మెరుగుపరిచి ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దూరు, కొత్తపల్లి తహసిల్దారులు మహేష్ గౌడ్, అనిల్ కుమార్, మద్దూరు ఎంపీడీవో జయ రాములు, ఏఈ విలోక్, నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఎస్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని వినతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు, బైపాస్ రోడ్ పనులు ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు రోడ్లు భవనాలు శాఖ ఎస్ఈ సీతారామస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, నాయకులు ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, జాత్రు నాయక్, నీలాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జి.పిలను విజిట్ చేసిన వనపర్తి ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తూర్పుతాండ, పడమర తాండల నర్సరీలను ఎంపిడిఒ రాఘవ విజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు కొన్ని సూచనలు చేశారు. నర్సరీ నిర్వహణ సక్రమంగా చూసుకోవాలని తెలిపారు. అదేవిధంగా చిట్యాల గ్రామపంచాయతీని సందర్శించి గ్రామపంచాయతీ రికార్డును తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న రికార్డ్‌ని అప్డేట్ చేసుకోమని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, ఎంపీఓ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు సుస్మిత మహేష్, పూర్ణచంద్ర పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో వ్యాసరచన పోటీలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని కస్తూరి పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మారకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పో టీలు నిర్వహించినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం కస్తూరిబా గాంధీ పాఠ శాల, జూనియర్ కళాశాల విద్యార్థులకువ్యాసరచనపోటీలునిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ, సర్టిఫికెట్‌తో పాటు ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## 11కేవి విద్యుత్ వైర్లను తొలగించాలని ఏఈకి వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇందిరానగర్ కాలనిలో ఇండ్ల మధ్యలో ఉన్న 11కేవి విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతూ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, నాయకులు షాన్ వాజ్ ఖాన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఏఈ శ్రీనివాస్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా అధికారులకు, నాయకులకు విద్యుత్ వైర్లు తొలగించాలని వినతిపత్రం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో వీలైనంత త్వరగా విద్యుత్ వైర్లను తొలగిస్తామని ఏఈ చెప్పడం సంతోషంగా ఉందన్నారు, కౌన్సిలర్ గోరటి శ్రీను, నాయకులు రామరాజు, చిన్న, చిత్తరి శ్రీను, పోల ప్రవీణ్, దున్న సురేష్ కాలని వాసులు ఉన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా తైబజార్ వేలం

## - తైబజార్ వసూళ్లు నిలిపివేయాలని బి.ఆర్.ఎస్ కౌన్సిలర్స్ డిమాండ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తైబజార్ వేలం,పైసలు వసూళ్లు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని బి.ఆర్.ఎస్ అడ్డుకొని వేలం పాట రద్దు చేయాలని పేద ప్రజలు చిరు వ్యాపారుల దగ్గర తైబజార్ పేరుతో పైసలు వసూళ్లు చేసే ప్రక్రియ వెంటనే నిలిపివేయాలని కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ కౌన్సిలర్స్ మాట్లాడుతూ మూడు రోజుల ముందు కౌన్సిల్ అందరికీ నోటీసులు ఇచ్చి పట్టణములో ప్రచారం నిర్వహించి వేలం నిర్వహించాలని నిబంధనలు చెబుతున్న వేలం పాట పాడే కాంట్రాక్టర్ లతో కుమ్మక్కై వేలం పాట నిర్వహించడాన్ని నిరసించారు. ప్రస్తుతం వేలం నిర్వహించకుండా మునిసిపల్ జవాన్లతో తైబజార్ డబ్బులు వసూలు చేస్తు కొంత ప్రజాప్రతినిధులు, అధికారాలు తీసుకొని మున్సిపాలిటీకి నష్టం కలిగిస్తున్నారని ఇప్పటికీ కూడా నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని బి.ఆర్.ఎస్ నాయకులు ఆరోపించారు. వేలం పాట రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ నిబ్బంధనల ప్రకారం నిర్వహిస్తామని, వేలం పాట రద్దు అని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, మాజీ కౌన్సిలర్ తిరుమల్, స్టార్ రహీమ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్రపటానికి రైతుల పాలాభిషేకం

## - ఆర్ఐ సస్పెండ్ పై హర్షం వ్యక్తం చేసిన మండల రైతులు ప్రజలు



**బాలానగర్ మేజర్‌న్యూస్:** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి బాలానగర్ ఆర్ఐ వెంకట్ రెడ్డి చేసిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చి ! జిల్లా అధికారులచే సస్పెండ్ చేయించడం శుభ పరిణామమని రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సెలవు రోజు కూడా ఆర్ఐ అక్రమాలకు పాల్పడుతూ రికార్డులను తారుమారు చేస్తున్న? విషయాన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని ఎమ్మెల్యే వెంటనే ఆర్ఐ వెంకట్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఉన్నతాధికారులు విచారణ జరిపిన వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. దీంతో సంతోషం వ్యక్తం చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బాలానగర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే పనితీరు పట్ల ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మావిడిగుట్ట శంకర్ నాయక్, మోహన్ నాయక్, రఫిక్, హరిశింగ్ నాయక్, బాబు నాయక్, యాదయ్య, గోపాల్ నాయక్, శివ, రైతులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన శుభ్రత మన బాధ్యత : మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న





**ఐజమేజర్ న్యూస్ :** అయిజ మున్సిపాలిటీ పరిదిలో 10 వ వార్డు దుర్గనగర్ లో మార్నింగ్ వాక్ ను మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన వార్డులోని పలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాలు,నల్లా కనెక్షన్లు,శానిటేషన్ తదితర సమస్యలను చెప్పడంతో ఆయన అప్పటికప్పుడు సిబ్బందికి సూచించి పరిష్కరించడం జరిగింది అలాగే బ్రహ్మ రెడ్డి హాస్పిటల్ వెనుక పైప్ లైన్ లికేజ్ వల్ల నీళ్లు నిల్వ అయి మురుగు గుంటగా మారిందని తెలుపగా వెంటనే మునిసిపల్ ఇంజనీర్ దృష్టికి తీసుకువెళ్లి నేడో రేపో సమస్యను త్వరలో పరిష్కరించాలని, ఇంటిముందు నల్ల పైప్ లైన్ లీకేజి అయి రోడ్డుపై నీళ్లు పారుతున్నాయి డ్రైనేజీ లలో ప్లాస్టిక్ కవర్లు,పూడిక ఉండడం వల్ల మురుగునీరు రోడ్డు పై పారుతుందని,వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. డ్రైనేజీలు పూడికను తీసివేయించి బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇంజ్యోతి మురళీ, రామాంజనేయులు, మునిసిపల్ ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,జవాన్లు, ఎలక్ట్రిషియన్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని 213 సర్వేనెంబర్‌లోని ఇండ్ల స్థలాలను పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలి

## - సిపిఎం పార్టీ డిమాండ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీఅచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని 213 సర్వే నెంబర్ లో గల ఇండ్ల స్థలాలను పట్టాలు ఉన్న పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ స్థలంలోనే జెండాలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్ నాయక్ మాట్లాడుతూ 2007లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేసిన సందర్భంగా అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు అందజేశారని, కానీ 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అనుమతి లేకుండా అట్టి లేఔట్లను చెడగొట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేశారు. నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశామని కానీ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న గువ్వల బాలరాజు సిపిఎం పార్టీ చెప్పిన వినకుండా చాలామందికి అనర్హులకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినారని అన్నారు. పేదలు చాలామంది నిరాశ్రయులైనారు.ఎన్నికల ముందర ప్రస్తుతము ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి 213 సర్వే నెంబర్లు లో పట్టాలు ఉన్న పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారి దృష్టికి తీసుకు పోవడం జరిగిందని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నేను గెలవగానే పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు 8 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఎమ్మెల్యే ఏమి చర్య తీసుకోలేదని,ఇప్పటికైనా స్పందించి లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేని వారు కోరారు. పట్టాలున్న పేదలకు ఇళ్ల పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున గుడిసెలు వేసుకొని స్థలం ఇచ్చేవరకు పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, నిర్మల, తిరుపతమ్మ, పేదలు, వరలక్ష్మి, సైదులు, మల్లమ్మ, శంకర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీవోగా బాధ్యతల స్వీకరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల నూతన ఎంపీవోగా మంగళవారం విజయలక్ష్మీ పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీవోగా విధులు నిర్వహించిన రామన్న బదిలీ పై మద్దూర్ మండలానికి వెళ్లారు. ఆ మండలంలో విధులు నిర్వహిస్తుండగా బదిలీ పై కృష్ణ మండలానికి నియమించిన్నట్లు ఎంపీవో విజయలక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని వినతి

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు, బైపాస్ రోడ్ పనులు ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు రోడ్లు భవనాలు శాఖ ఎస్ఈ పీఏ సీతారామస్వామి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, నాయకులు ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, జాత్రు నాయక్, నీలాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు విక్రయించవచ్చు

### - జిల్లా విద్యాధికారికి హైకోర్టు ఆర్డర్ అందజేసిన ట్రాస్మా నాయకులు



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు విక్రయించవచ్చని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఈరోజు నాగర్ కర్నూల్ డిఈఓ గోవిందరాజుని కలిసి హైకోర్టు జడ్జిమెంట్ జీవో నెంబర్ 91 ప్రకారం లాభా పేక్ష లేకుండా విక్రయించవచ్చని 2016 హైకోర్టు జడ్జిమెంట్ను నీ డిఈఓకి అందజేయడం జరిగింది దీన్ని అనుసరించి ప్రభుత్వం తక్షణమే స్పందించి పుస్తకాల విక్రయానికి ఎలాంటి ఆటంకాలను కలిగించరాదని తస్మా సభ్యులు వినతిపత్రం అందజేశారు అదే విధంగా విద్యార్థి సంఘాల నాయకులు ఎవరైనా ప్రైవేట్ పాఠశాలలో ఇబ్బందులు ఉన్నట్లయితే డిఈఓని సంప్రదించాలి తప్ప నేరుగా పాఠశాలపై దాడి చేస్తే కుదరదని తేల్చి చెప్పారు. మా పాఠశాలలపై దాడులకు దిగిన నాయకులపై సీజ్ చేసిన అధికారులపై కోర్టుకు వెళ్తామని ట్రస్మ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ కొయ్యల, శ్రీనివాసులు అన్నారు, కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధానకార్యదర్శి హలరాజు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈనెల 21న, మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో జరిగిన నియోజకవర్గస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో పాల్గొని తొమ్మిది క్రీడాంశాలలో నైపుణ్యతను ప్రదర్శించి,జిల్లాస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన పదెనిమ్మిది మంది బాల బాలికలకు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం స్వంత ఖర్చులతో క్రీడా దుస్తులను ఈనెల 25న బాలబాలికలకు అందించి, వారికి ఈనెల 29న జిల్లాలో పాల్గొనుటకు మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన బాల బాలికలు యస్.లక్ష్మణ్,బి.అరవింద్ పంచదేవ్ పాడు యశ్వంత్ గౌడ్ ,తిరుమలేష్ మాగనూర్ యన్.తేజస్,వి.అర్జున్, పి.అంజనేయులు, ప్రవీణ్ కుమార్,జి. మహేష్,జి.మణికంఠ ఉజ్జల్లి జి.సింధుజ, బోయ సింధుజ,జి.కిరణ్, వినోద్ కుమార్, శివరాం మక్తల్ చైత్ర ఖానాపూర్ జ్యోతి మీనన్ శ్రీపురం శ్రావణ్ కుమార్ ఎడవల్లి ఎంపికైనట్లు బి.గోపాలము తెలిపారు. జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలకు ఎంపికైన బాల బాలికలను యం.యల్.ఏ వాకిటి శ్రీహరి,యంఈఓ వెంకటయ్య, డివైయస్ ఓ వెంకటేష్ శెట్టి అభినందించారు .క్రీడా దుస్తులు అందజేసిన కార్యక్రమంలో జిల్లా తగ్గాఫ్ వార్ అధ్యక్షుడు తాన్ సింగ్, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం, కార్యదర్శులు అమ్రేష్ , రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఫీజుల దందాను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

### - ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి
### - నేటి రాష్ట్రవ్యాప్త పాఠశాలల బందును విజయవంతం చేయాలి
### - బిజెపి మండల అధ్యక్షులు సలేశ్వరం



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రవేట్ పాఠశాలల ఫీజుల దందాను నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయక పాఠశాల విద్య పర్యవేక్షణ ఎలా సాధ్యమో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు నేడు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసి నప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపు కుంటుందన్నారు. అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠినచర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నారు. వెంటనే ఎంఈవో లను నియమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందజేస్తున్న మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపైన విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 24 వేలకు పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్ని భర్తీ చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్కావెంజర్లను నియమించాలన్నారు.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు పాఠశాల బంద్ కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు ఇచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు బంద్ కు సహకరించి, బంద్ ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బయటాయించిన పెన్షన్ దారులు

### - మద్దతు ప్రకటించిన బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**ఐజ, మేజర్ న్యూస్:** అయిజమున్సిపాలిటీలో మంగళవారం పెన్షన్ దారులు వృద్ధులు వికలాంగులు వితంతువులు తదితరులు పెన్షన్లు రాక రోడ్డుకెక్కి బైఠాయించారు. వీరికి బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మద్దతు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ పెన్షనర్లది న్యాయమైన డిమాండ్ అని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2000 వృద్ధాప్య పెన్షన్ 4000 చేస్తా అని, అదేవిధంగా వికలాంగులకు 6000 చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకొని ముఖ్యమంత్రి అయ్యాడని కాని ఇంతవరకు పెన్షన్ల విషయంలో ఎలాంటి ప్రకటన లేదని ఆయన దుయ్యబట్టారు పక్క రాష్ట్రంలో కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే జూలై నుంచి అమలు అమలు చేస్తా అని ఫైల్ పై సంతకం చేయడం జరిగిందని మరి ఈ ముఖ్యమంత్రి ఏడు మాసాలైనా ఇంతవరకు ఎందుకు పెంచలేదని ఆయన మండిపడ్డారు. ఇకనైనా వారిని దృష్టిలో ఉంచుకొని త్వరలోనే టెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వీరయ్య చారి, లక్ష్మణాచారి, రామాంజనేయులు మరియు వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం అమలుకు రైతుల అభిప్రాయ సేకరణ



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** నాగవరం రైతు వేదిక నందు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి చే వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి రైతులకు పెట్టుబడి కొరకు రైతు భరోసా పథకం అమలు కొరకు నేరుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల అభ్యుదయ రైతుల అభిప్రాయం సేకరించారు. రైతులు వ్యక్తపరిచిన అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా సోయాచికుడు, కంది, పత్తి పంటలలో విత్తన శుద్ధి,విత్తన మోతాదు, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, వ్యవసాయ అధికారి కురుమయ్య ,ఉద్యాన అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ దేవతను దర్శించుకున్న జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో వెలిసిన జములమ్మ దేవతను జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి మంగళవారం దర్శించుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు బచ్చు రాము లు జమ్ములమ్మ గుడికి మెయిన్ రోడ్ నుంచి బాట రోడ్డు ఏర్పాటు చేయాలని జడ్పీ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు ప్రజలు ఉందే కోటి అంజి, డాక్యుమెంట్ రైటర్ నాగరాజ్, శ్రీనివాస్ గౌడ్, గుడి కమిటీ అధ్యక్షులు రామకృష్ణ వెంకటస్వామి,సంద వెంకటేష్, నందిమల్ల రాములు, ఏర్పుల రంగన్న, బాలకృష్ణ, బొలమని నాగేంద్రం, బుచ్చయ్య, సుగుర్ రాములు, నాగశేసమ్మ, నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్ సుమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అంగరంగ వైభవంగా పోలేరమ్మ బోనాల ఉత్సవాలు





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని రాయికోడు,లంకాల తదితర గ్రామాల్లో మంగళవారం పోలేరమ్మ ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. పోలేరమ్మ ఆలయాలకు గ్రామాల భక్తులు పోటెత్తి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.రాయికోడ్ గ్రామంలో ప్రతి ఏటా మాదిరి గానే ఈ సారి కూడా గ్రామంలోని మొత్తం కుటుంబాలు ఒకే సారీ బోనాలు గా బయలుదేరి ఆలయం వద్దకు చేరుకొని పూజాకార్యక్రమం నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గొల్ల కురుమ యాదవులు సైతం అమ్మవారికి గొర్రె పొట్టేళ్ళ ను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.లంకాల తదితర గ్రామంలో ఎప్పటి మాదిరిగానే గ్రామ ప్రజలు,గొల్ల కురుమ,యాదవ సోదరులు ఒకే సారి వెళ్లి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలవద్ద ఇబ్బందులు కలుగకుండా పెద్దలు ప్రజా ప్రదినిధులు,ఇతర సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గోల్లకురుమ సోదరులు,గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, యువతీ యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డు అధికారి కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలవడం అభినందనీయం

### - జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు



**గద్వాల మేజర్ న్యూస్ :** ఈ సంవత్సరం మార్చి నెలలో అనారోగ్యం తో మృతి చెందిన హోమ్ గార్డు అధికారి యు.చంద్ర శేఖర్ కుటుంబానికి జోగుళాంబ గద్వాల్ జిల్లా కు చెందిన తోటి హోమ్ గార్డు అధికారులు తమ వంతు సహాయంగా 55,000/- ఆర్థిక సహాయం ను జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, ఐపీఎస్ చేతులమీదుగా కుటుంబ సభ్యులకు అందజేత. గద్వాల సుమారు 12 సంవత్సరాలుగా తమతో ఉంటూ వివిధ పోలీస్ స్టేషన్ లలో, పోలీసు సాయుధ దళ కార్యాలయం లో విధులు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందుతూ విధి వక్రీకరించడం వల్ల అనారోగ్యం తో మృతి చెందిన హోమ్ గార్డు అధికారి యు.చంద్ర శేఖర్ కుటుంబానికి తమ తోటి బ్యాచ్ పోలీస్ హోమ్ గార్డు అధికారులు అండగా నిలిచారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడంతోవారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్యేశం తో జిల్లా కు చెందిన తోటి హోమ్ గార్డు అధికారులు అందరూ కలిసి 55,000/- రూపాయలు జమ చేసి అట్టి నగదును జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, ఐపీఎస్ చేతుల మీదుగా భార్య జ్యోతికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మృతి చెందిన హోం గార్డు కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వారి కుటుంబానికి తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది ఆర్థికంగా అండగా నిలవడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ . ఐ వెంకటేష్, తోటి హోమ్ గార్డు సిబ్బంది రామ కృష్ణ,రాజశేఖర్, కృష్ణ మరియు చంద్ర శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన సంఘ నాయకులు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం జిల్లా కలెక్టర్ విజయేంద్రను గిరిజన సేవా సంఘం మరియు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కలెక్టర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా సేవా సంఘం నాయకులు డి రాజునాయక్, ఉద్యోగ సంఘం నాయకులు గంగారాం నాయక్, దేవిజా నాయక్, ఆనంద్ నాయక్ ఏసిటిఓ తానాజీ నాయక్, హనుమంతు నాయక్, శంకర్ నాయక్, బద్రి నాయక్, కృష్ణ కాంత్, రాము, సోమ్లా నాయక్, గంగు నాయక్ ,శంకర్ నాయక్ ఎల్ ఎఫ్ ఎల్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి దిశగా పనులు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖ అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని జిల్లాలలో గల అంగన్వాడి కేంద్రాల పేర్లను పూర్వ పాఠశాలగా మార్చాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టి కలరింగ్, పెయింటింగ్ పనులు చేయించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసే దిశగా పిల్లలకు మంచి పౌష్టికాహారంతో పాటు యూనిఫారాలు అందజేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల పేర్లను పూర్వ పాఠశాలలుగా వెంటనే మార్చాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో 3 నుండి 6 సంవత్సరాలు గల పిల్లలకు మంచి విద్య అందించేందుకు అంగన్వాడి టీచర్లకు ట్రేట్కనర్లచే శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని దాదాపు 8,500 అంగన్వాడి కేంద్ర విద్యార్థులకు యూనిఫారాలు అందించేందుకు డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫారాలు కుట్టించి మూడు రోజులలో అందజేయాలన్నారు. జిల్లాలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం సర్వేను వేగవంతంగా 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 60 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. జిల్లాలో వయోవృద్ధులకు అవసరమైన ఒక ఓల్డ్ ఏజ్ హోమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, సిడిపిఓలు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనలు వెంటనే ఇవ్వాలి

### - మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి - సీఐటీయు నాయకులు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనాలను వెంటనే చెలించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మండ్ల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వొత్తిలాగా కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని వారు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్మికులు వారి పిల్లల కు విద్యకు సంబంధించిన వస్తువులు (సామగ్రి) ఇప్పించడం కోసం కూడా వారితో డబ్బులు లేవు అని, ఈ ప్రభుత్వం వారి పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా విధానాలను అవలంభిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనలు ఇవ్వాలని, లేని యెడల రానున్న వర్షాకాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని వారు హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 సవరించాలని, ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూ.చ తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , సిఐటియు జిల్లా నాయకులు ఎన్ రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, కోశాధికారి పుష్ప, జిల్లా నాయకులు హనీఫ్, దాసు, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, విజయలక్ష్మి, చెన్నమ్మ, ఆనంద్, ఎల్లయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తాలూకా గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు






**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ కేంద్రంలోని కిరాణా అసోసియేషన్ భవనంలో తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రూమళ్ల సిద్ధిరామేశ్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హైదరాబాద్ లోని రేనోవా హాస్పిటల్స్ సౌజన్యంతో తాలుకలోని గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కే.రాఘవ సునీల్, యం. యస్ ఆర్థోపెడిక్ సర్జన్ వెన్నెముక దీర్ఘ కాలిక రోగాలకు సంబంధించి ఆర్.యం.పి పి.యం.పీలకు చికిత్స గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం అధ్యక్షులు రూమళ్ళ సిద్ధిరామేశ్వర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్.యం.పీ లు ప్రథమ చికిత్స మాత్రమే చేసి మెరుగైన వైద్యం కొరకు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని పలు సూచనలు చేశారు. ఆర్.యం.పీలు తమ పరిధికి మించి చికిత్సలు చేయరాదని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కు హాస్పిటల్ యజమానానికి అధ్యక్షులు రూమళ్ళ సిద్ధమేశ్వర్ ఆర్.యం.పి,పీ.యం.పీ లు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సమావేశంలో వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు గ్రామీణ వైద్యులు మార్కెటింగ్ మేనేజర్లు వాళ్ల హాస్పిటల్ సౌకర్యాల గురించి ఆర్.యం.పి, పి.యం.పీ వివరించారు

# ప్రారంభమైన శ్రీ లక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చారకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం లలిత సహస్రనామం, విష్ణు సహస్రనామం, భగవద్గీత పారయణం కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 7 గంటలకు దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. నేడు దేవాలయంలో ఉదయం 11,45 గంటలకు శ్రీలక్ష్మీ పద్మావతి వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని జరిపిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామి వారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులార తిలకించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరాడు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** జానంపేట గ్రామానికి చెందిన పాటిమోని ఆంజనేయులు ఈరోజు ఉదయం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సింగిలవిండో డైరెక్టర్ పెద్దోళ్ళ నరసింహ యాదవ్ మరియు సాన్యాం మేఘా నాథం గౌడు చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజే యడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, జానంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటిమోని రాజు యాదవ్, వార్డు సభ్యులు గౌని జగతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు పెద్ద బాలయ్య , మోహన్ గారు,గౌని నరేష్ రెడ్డి, నాగసానిపల్లె కాంగ్రెస్ నాయకులు చిన్న గోవింద్, లోకేష్, సుధాకర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు



**చారకొండ మేజర్న్యూస్:** మండల కేంద్రంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం నాటుసార తయారి స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్ఐ వివేక్, ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సృజనల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 1000 లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేశారు. ఒకరిపై కేసు నమోదు చేసినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. నాటుసార తయారుచేసిన, అమ్మిన, బెల్లం, పటిక విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ వెంకటిరెడ్డి తెలిపారు. దాడుల్లో సిబ్బంది, మహేష్, సీరాజ్, నార్య, పరుశరాం, మాధవి పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా : మహిళకు గాయాలు



**చారకొండ: మేజర్న్యూస్:** అదుపుతప్పి లారీ బోల్తా పడి ఓ మహిళకు గాయాలు అయిన సంఘటన మంగళవారం ఉదయం మండలంలో చోటు చేసు కొంది. హెడ్ కానిస్టేబుల్ నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మర్రిపల్లి మూలమలుపు సమీపంలో జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై పోలీసులు ఏర్పాటు చేసిన డ్రమ్ములను దేవరకొండ నుంచి కల్వకుర్తి వైపు బియ్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి ఢీ కొట్టి పక్కనే ఉన్న తుమ్మచెట్టుకు తగిలి బోల్తా పడింది. లారీలోనే ఉన్న డ్రైవర్ను స్థానికులు బయటకు తీశారు. ఈఘటనలో మర్రిపల్లి బస్ స్టేజ్ వద్ద చారకొండకు వెళ్లేందుకు బస్సుకోసం వేచివున్న ఆదే గ్రామానికి చెందిన ఆంగోత్ శాంతికి పోలీసులు ఏర్పాటు చేసిన డ్రమ్ములు ఎగిరి పడి వచ్చి తగలడంతో ఎడమ కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే చారకొండలోని ఓ ప్రథమ చిక్సిత్సాలయంలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబసభ్యులు దేవరకొండలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. శాంతి భర్త దర్శనాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ నాగయ్య తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో మచ్చేందర్

**రాజాపూర్, మేజర్ న్యూస్:** మండల ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజాపూర్ ఎంపీడీవో మచ్చేందర్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఎంపీడీవో మచ్చేందర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వంట గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రానటువంటి లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సరి చేసికొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ధరఖాస్తు దారులు జిరాక్స్ అట్టి ప్రతులతో ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-00 గం.ల మధ్య మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తులోని పొరపాట్లను సరి చేసుకోవలసినదిగా ఆయన ప్రజలను కోరారు. ప్రజా పాలనలో సమర్పించిన రశీదు, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లు, ఎల్పిజి గ్యాస్, పాస్ బుక్, అన్నింటినీ జిరాక్స్ కాపీలతో పాటు ఓటిపి చెప్పడానికి యజమాని లేదా కుటుంబ సభ్యుల ఫోన్ తో సంప్రదించాలన్నారు. జూన్ నెల ఆఖరి వరకు దరఖాస్తుల పునః పరిశీలన పూర్తవుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మచ్చేందర్ కోరారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్ లు, రోడ్లు భవనాలు, మిషన్ భగీరథ అధికారులతో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించారు.వర్షాకాలంలో దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ లు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులు, డ్రైనేజ్ వ్యవస్థలు, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజూ చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలని, రోడ్డు పై ఎక్కడైనా గుంతలు తవ్వి ఉంటే చుట్టూ బారికెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. నెలలో మూడు సార్లు తప్పకుండా నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ లు శుభ్రం చేయించాలని, లాగ్ బుక్ పెట్టి శుభ్రం చేసిన తేది, చేసిన వారి సంతకం ఉండాలని తెలియజేశారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, అంగన్వాడి, ఆశా వర్కర్లను భాగస్వాములు చేయాలని సూచించారు. ఇళ్ల పై కప్పు పై టైర్లు, కొబ్బరి చిప్పలు, కూల్ డ్రింక్స్ బిరడాలు వంటి వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని తెలియజేశారు. అందువల్ల వీటిలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలనీ చెప్పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారిని నియమించి పర్యవేక్షణ చేయించాలని తెలిపారు.ఫ్లెక్సీలు పెట్టిన వారి నుండి రుసుము వసూలు చేయాలని స్వపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ప్రతి ఫ్లెక్సీ కి రుసుము విధించి పెట్టిన వారి నుండి వసూలు చేయాలని సూచించారు. ప్రోగ్రాం అయిన మరుసటి రోజు ఫ్లెక్సీ తొలగించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రెస్టారెంట్ లు, హెూటళ్ళలో తనిఖీలు చేయాలని, సూచి శుభ్రత, వాడుతున్న ఆహార పదార్థాలు, కూరగాయలు నాణ్యత పరిశీలించి నిబంధన లు పాటించని వారి పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాల కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల రిమాండ్: జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్, మేజర్న్యూస్:** ముగ్గురు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి ఈజీగా డబ్బు సంపాదించడం కోసం నారాయణపేట జిల్లా కోస్గి మండలంలో మరియు మద్దూర్ మండలంలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగింద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం తెలిపారు. మంగళవారం సాయంత్రం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నిందితుల వివరాలు వెల్లడించారు. సోమవారం నాడు సాయంకాలం సమయములో కోస్గి పోలీసు వారు శివాజీ చౌరస్తా లో నాకా బందీ నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదముగా కనిపించగా వారు కోస్గి పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా కోస్గి పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు అయిన ఎం. నరేశ్, వారి సిబ్బంది ఆద్వర్యములో అట్టి ముగ్గురు వ్యక్తులను పట్టుకోని వారిని కోస్గి పోలీసు స్టేషన్ కి తీసుకు వచ్చి విచారించగా మహబూబ్ నగర్ జిల్లా, గండీడ్ మండలానికి చెందిన , చిన్న వార్వాల్ గ్రామము డ్రైవరు గడ్డమీది రామకృష్ణ (24), నంచెర్ల శ్రీను (22), సాలనగర్ గ్రామనికి చెందిన మాదిగ గజ్జి రమేశ్ లు ముగ్గురు కలిసి గత కొద్ది సంవత్సరాలుగా మద్యము త్రాగుటకు మరియు జల్సాలు చేయుటకు అలవాటుపడి సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యముతో వారు ముగ్గురూ కలిసి చిన్న చిన్న దొంగతనాలు చేసుకుంటూ దొంగతనము చేసిన సొమ్మును అమ్ముకొని వచ్చిన డబ్బులను ముగ్గురూ సమానముగా పంచుకుంటూ మద్యం త్రాగుతూ జల్సాలు చేసేవాళ్ళు. అట్టి క్రమములోనే పైన తెలిపిన ముగ్గురు కోస్గి, మద్దూర్ పోలీసు స్టేషన్ ల పరిదిలో వారు చేసిన దొంగతనాలను కోస్గి పోలీసు వారు చేసిన విచారణలో ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 4.7 కిలోల వెండి ఆభరణాలు, 44 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,50,500/- రూపాయల డబ్బులు , 4 బోర్ మోటర్లు, 8 సీలింగ్ ఫ్యాన్స్, 3 వైర్ బండేల్స్, 9 మేకలు మరియు పొట్టేల్లు , ఒక డెల్ కంపెనీ సంబందించిన సిపియూ, 32 ఇంచ్ ల శాంసంగ్ టివి , ప్రింటర్ స్వాదీన పరుచుకొని నిందితులను కోర్టు ముందు హాజరు పరి చి కోర్టు ఆదేశాల మేరకు వారిని జైలుకు పంపించడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. 9 కేసులను ఛేదించిన పోలీసులను కోస్గి సిఐ సోమ నర్సయ్య, ఎస్సై బాల వెంకటరమణ, కానిస్టేబుల్ అంజలయ్య లను ఎస్పీ అభినందించి వారికి రివార్డు ఇవ్వడం జరిగింది.

## వివోఏల కనీస వేతనం ఇరవై ఆరు వేయిల రూపాయలు ఇవ్వాలి

### - సిఐటియు యూనియన్ జిల్లా కో కన్వీనర్ గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలోని మహిళ సమైక్య భవనంలో వివోఏ ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు యూనియన్ జిల్లా కోకన్వీనర్ గోవింద్ రాజ్ ఆధ్వర్యంలో ఏపియంకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు యూనియన్ జిల్లా కో-కన్వీనర్ గోవింద్ రాజు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సంఘాల బలోపేతంకై పనిచేస్తున్న వివోఏలు చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్న పరిస్థితి ఏర్పడదని.మే నెల వేతనం వెంటనే విడుదల చేయాలని, గ్రేడ్ తో సంబంధం లేకుండా వేతనాలు వెయ్యాలని అన్నారు. ప్రభుత్వాలు ఒకపక్క మహిళా సంఘాలను బలోపేతం చేయాలని చెబుతున్న వివో ఏల సమస్యలు పట్టి పట్టనట్లు ప్రభుత్వం వివరిస్తున్నది. వెంటనే వివోఏ లా మే నెల వేతనం విడుదల చేయాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేయిల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. లేనిపక్షంలో వివోఏల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గోవింద్ రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి యూనియన్ జిల్లా నాయకులు,బాలప్ప మండల కార్యదర్శి,జ్యోతి కోశాధికారి సభ్యులు రాధా, రాజు, మౌనిక, శైలజ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా 27 మొబైల్ ఫోన్లు అందజేత

### - సంతోషం వ్యక్తం చేసిన మొబైల్ ఫోన్ అందుకున్న బాధితులు - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 27 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మొత్తం 27 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 5 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు మంగళవారం అప్పగించడం జరిగింది. అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 27 ఫోన్ లను నూతన టెక్నాలజీ ఐటి కోర్ నుండి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోటి ఎస్సై సునీత కానిస్టేబుల్ శ్రీనివాసులు ను ఎస్పీ అభినందించి రివార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, సిఐ లు ఎస్ఐలు, ఐటీ కోర్ శ్రీనివాసులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూసదస్సును జయప్రదం చేయండి





**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ 449 సర్వేనెంబర్ సాగు చేస్తున్న భూ బాధితులు అధిక సంఖ్యలో పాల్గొనాలి. భూమి సాగు చేస్తున్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి. మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారము ఎస్ ఆర్ గార్డెన్ లో జరుగు భూ సదస్సులో భూమి సాగు చేస్తున్న పేదలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు బాలప్ప, గోపాల్ కోరారు. మరికల్ మండల కేంద్రంలో 449 సర్వే నెంబర్లు సాగు చేసిన భూములను పరిశీలించి, భూభాదితులతో మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో 449 సర్వేనెంబర్లో సాగు చేస్తున్న రైతులకు పట్టా పాస్పు స్తకాలు ఇవ్వాలని ఎస్ ఆర్ గార్డెన్లో జరుగు సదస్సులో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి పర్నికా రెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ వెంకట్రాములు, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ కుంభం శివకుమార్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈసదస్సుకు జిల్లాలో భూములు సాగు చేసుకుంటున్న పేదలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరికల్ భూతం రక్షణ కమిటీ సభ్యులు, బీమరాజ్, బసేపల్లి మల్లయ్య, సుదర్శన్, ట్రైసన్ రఘు, వెంకటేష్, బొంత రాములు, లక్ష్మమ్మ , గోపి, మరికల్ భూసంస్కర్ కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆదివాసి గిరిజన నాయకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జిల్లా ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ జిల్లా చైర్మన్ వి లింగం నాయక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జానకి దరావత్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలోని ఆదివాసీ గిరిజన ప్రజలపై జరుగుతున్న సంఘటనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు మహబూబ్ నగర్ టౌన్ ఎస్టీ సెల్ చైర్మన్ పాత్లవత్ రవి నాయక్, మహబూబ్ నగర్ సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ మోహన్ లాల్ నాయక్, గద్వాల జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శివ నాయక్, హరి నాయక్, జాను నాయక్, భజన్ నాయక్, మల్లేష్ నాయక్, రమేష్ నాయక్, అంగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో మశ్చేందర్



**రాజాపూర్, మేజర్న్యూస్:** మండలప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని రాజాపూర్ ఎంపీడీవో మచ్చేందర్ పేర్కొన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఎంపీడీవో మచ్చేందర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వంట గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రానటువంటి లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సరి చేసికొనుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ధరఖాస్తు దారులు జిరాక్స్ అట్టి ప్రతులతో ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-00 గం.ల మధ్య మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తులోని పొరపాట్లను సరి చేసుకోవలసినదిగా ఆయన ప్రజలను కోరారు. ప్రజా పాలనలో సమర్పించిన రశీదు, ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లు, ఎల్పిజి గ్యాస్, పాస్ బుక్, అన్నింటినీ జిరాక్స్ కాపీలతో పాటు ఓటిపి చెప్పడానికి యజమాని లేదా కుటుంబ సభ్యుల ఫోన్తో సంప్రదించాలన్నారు. జూన్ నెల ఆఖరి వరకు దరఖాస్తుల పునః పరిశీలన పూర్తవుతుందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మచ్చేందర్ కోరారు.

# ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం

## - నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి - నమోదైన కేసులలో పారదర్శకంగా పగడ్బందీగా విచారణ చేపట్టాలి

## - పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచన - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని మంగళవారం కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్లలోని గ్రేవ్ నాన్ గ్రేవ్ పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరితగతిన న్యాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ కేసులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదు దారుల యొక్క ఫిర్యాదులు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొవాలని బాధితులకు న్యాయం అందే విధంగా చూడాలని వారికి భరోసా కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని పూర్తి పారదర్శకంగా కేసులను ఇన్వెస్టిగేషన్ చేయాలని పెండింగ్లో ఉన్న సిసి నెంబర్లను త్వరగా తీసుకోవాలని సూచించారు. అలాగే వర్షాకాలం సందర్భంగా భూములకు సంబంధించిన పంచాయతీలు ఎక్కువగా జరుగుతున్నాయి సివిల్ కేసులు కోర్టులో పరిష్కరించుకోవాలని బాధితులకు సూచించాలని సూచించారు. గ్రామాలలో ప్రజలతో మమేకమౌతూ వారితో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకావాలని ఎక్కువగా భూతగాదాలు జరగకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించాలని తెలిపారు. అలాగే పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, గ్రామాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసు నిఘా ఏర్పాటు చేస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని సూచించారు. నేరాల నిర్మూలనకు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, అకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని, ఈ చలాన్ , ఈ పెట్టి కేసులు నమోదు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదల నివారణకు వాహనదారులకు అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు ప్రజలు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన నూతన చట్టాలపై అధికారులందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, సిఐ లు శివ శంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు, వసంత రామ్ లాల్, భాగ్య లక్ష్మి రెడ్డి, కుర్మయ, నవీద్, అబ్దుల్ ఖాదర్,మురళీ,నరేష్, ఏ ఎస్సై సమీయొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్







**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిర్సనగండ్లలో మంగళవారం నర్సరీ, సిగిరిగేషన్ షెడ్లు, వైకుంఠదామం, పంచాయతీ రికార్డులను ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ పరిశీలిం చారు. ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ నర్సరీల్లో ప్రతిరోజు మొక్కలకు నీళ్లు పెట్టి కల్పు మొక్కలను తొలగించి హరిత హారంలో భాగంగా మొక్కలు నాటేందుకు సిద్ధంగా వుంచాలని ఎంపీడీవో ఇసాక్రాసేన్ అన్నారు. సిరుసనగండ్ల వైకుంఠదామంలో పెండింగులో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సిరుసనగండ్లలోని అయోధ్యనగర్ గుట్ట వద్ద పబ్లిక్ టాయిలెట్ శానిటరీ కాంప్లెక్స్ కోసం స్థలాన్ని గుర్తించడం జరిగిందని వాటి పనుల మంజూరుకోసం డీఆర్డీవోకు ప్రతిపాదనలు పంపించడం. జరిగిందని అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు ప్రభుత్వ భవణాన్ని పరిశీలించి డీఆర్డీవోకు ప్రబోజల్ పంపించామని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తులో గృహజ్యోతి, గ్యాస్సిలిండర్కోసం తప్పోప్పులను సరిచేయడం జరిగిందని అన్నారు. 2024-25 సంవత్సరం ఇంటి ట్యాక్సులు కట్టడానికి ఇంటి యజమానులకు డిమాండ్ నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్ పంచాయతీ కార్యదర్శులు గణేష్, మహేష్ కుమార్ ఉన్నారు.

# పెండింగ్ ఉన్న గ్రేవ్ కేసులో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జి షీట్ దాఖలు చేయాలి

## - జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు ఐపీఎస్




**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు, ఐపీఎస్. అధికారులు తీసుకోవాల్సిన చర్యల పై , పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి, పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉమెన్ మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి చేదించాలని అన్నారు. ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. సైబర్ నేరాల్లో త్వరితగతిన పరిశోధన పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ఉన్నగ్రేవ్ కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులలో అన్ని కోణాల్లో పరిశోధన చేసి కేసులు పరిష్కరించాలని సూచించారు. దొంగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు చేదన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో సిబ్బంది గౌరవంగా మెలిగేటట్లు చూసుకోవాలని ఎస్సై లను ఆదేశించారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే పరిణామాల గురించి యువతకు తెలియజేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వారానికి 5 గ్రామాలను ఎస్సైలు సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని అన్నారు. అలగే సెన్సిటివ్ గ్రామాలను అధికారులు వారానికి ఒక సారి సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ పెట్రోల్ కార్స్ ద్వారా విసిబుల్ పోలిసింగ్ పెంచాలని, అధికారులు సిబ్బంది డయల్ 100 కాల్ బాగానే 5 నుంచి 10 నిమిషాలలో సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రజలకు సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఎక్కువ మొత్తం లో స్థాపించుటకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సీసీ కెమెరాలను ప్రతిరోజూ మానిటర్ చేయాలని, పని చెయ్యని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని ఎస్సై లకు ఆదేశించారు. ప్రాపర్టీ కేసులను వెంట వెంటనే చెదించాలని, మట్టి, ఇసుక అక్రమ రవాణా సంబందించి అట్టి వాహనాలకు సీజ్ చేయలని అన్నారు. పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని, ఫిర్యాదులను పెండింగ్ లేకుండా చూసుకోవాలి అని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణ శేఖర్, డి. ఎస్పీ సత్యనారాయణ , గద్వాల్ సి. ఐ బీమ్ కుమార్,అలంపూర్ రవి బాబు, శాంతినగర్ సి. ఐ రత్నం, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర రెడ్డి,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ సెల్ ఇంచార్జి ఎస్సై శ్రీకాంత్, డీసీ ఆర్బీ ఎస్సై రజిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు పల్లి కస్తూరిబా పాఠశాల త్వరగా పూర్తి కావాలి : ఎమ్మెల్యే



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** తెలుగు పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కస్తూర్బా పాఠశాలను సందర్శించిన అనంతరం అక్కడ నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన. మారుమూల ప్రాంతంలో విద్యార్థులు మంచిగా చదువుకోడానికి ఆకాంక్ష నేను ఈ ప్రాంతం వాడిని కాబట్టి మంచిగా పిల్లలు చదువుకుని ప్రయోజకులు ఉండాలని కోరిక ఆయన చెప్పడం జరిగింది. డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట ఎం ఎల్ ఏ డాక్టర్ వంశీకృష్ణ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల కార్డుల గడువు ఈనెల 30వ తేదీ నాటికి ముగియనున్నందున తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు హెూల్డర్లు తమ కార్డు వ్యాలిడిటీని పొడిగించే విధంగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయాన్ని నేటి నుండి సంప్రదించలన్నారు. దీనితో పాటు రాయితీ బస్సు పాసుల గడువు కూడా ముగియనున్నందున, అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానున్నదని, బస్ పాసుల కాలపరిమితి పొడిగింపు గతంలో మాదిరిగానే టిజిఎస్ఆర్టీసీపాస్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయడంతో పాటు ఫోటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయాలి. బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌నూ ఎంపికచేసుకోవాలి. ఈదరఖాస్తులను సమాచార, పౌరసంబంధాల శాఖ ఆన్‌లైన్‌లో ధృవీకరించిన తర్వాత జర్నలిస్టులకు బస్ పాస్‌లను టీజీఎస్ఆర్టీసీ కి ఫార్వర్డ్ చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## మూసాపేట్ మండలంలో అభివృద్ధి పనులు తనిఖీ చేసిన కలెక్టర్






**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ధరణి పోర్టల్ ద్వారా ప్రభుత్వ నిబంధనలు ,మార్గదర్శకాలు ననుసరించి పెండింగ్ దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.విజయేందర బోయి ఆదేశించారు.మంగళవారం మూసాపేట్ మండలంలోజిల్లా కలెక్టర్ పర్యటించారు. తొలుత తహశీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తులు పై కలెక్టర్ సమీక్షించారు. తహశీల్దార్ కార్యాలయంకు వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడారు. పౌర సేవలు ఎలా అందుతున్నాయి తెలుసుకున్నారు. తర్వాత ఎం.పి.డి.అర్ కార్యాలయంకు చేరుకుని కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో ప్రజా పాలన దరఖాస్తులలో సవరణలు చేస్తున్న విధానం పరిశీలించారు. దరఖాస్తులు సవరణ కు టెక్నికల్ ఇబ్బందులు గమనించి పై స్థాయి లో మాట్లాడి సమస్య లేకుండా కలెక్టర్ పరిష్కరించారు.ప్రజా పాలన లో స్వీకరించిన దరఖాస్తులలో సవరణలకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా అవకాశం కల్పించిందని,గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లు దాని వారు,రేషన్ కార్డు,ఆధార్ కార్డు,విద్యుత్ బిల్లు,గ్యాస్ కనెక్షన్ బిల్లు తీసుకు వచ్చి సవరణ చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాల ను పరిశీలించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల పనులు తనిఖీ చేశారు .పనులు నాణ్యత తో త్వరగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు.అనంతరం అంగన్ వాడి సెంటర్ తనిఖీ చేసి పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ,సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్ బ్రహ్మం గౌడ్,ఎం.పి.డి. ఓ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులపై నివేదిక ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల స్థితిగతుల పై వాస్తవిక నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.అంగన్ వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, స్యాం, మ్యాం పిల్లల నివేదిక, సదరం క్యాంపుల ఏర్పాటు, వృద్ధుల మెంటేనెన్స్, ట్రాన్స్ జెండర్ల సాధికారత పై మంగళవారం మధ్యాహ్నం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు పెయింటింగ్, బొమ్మలు వేయించాలని సూచించారు. శ్యామ్‌మ్యామ్ పిల్లల గుర్తింపు, నివేదిక ఇవ్వాలని సూచించారు.ట్రాన్స్ జెండర్ల సాధికారత, సదరం క్యాంపు నిర్వహణ విధి విధానాలను పవార్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వనపర్తి జిల్లాలో అంగన్వాడీ భవనాలు స్థితిగతులు, మౌలిక సదుపాయాలు, అప్గ్రేడ్ ద్వారా పూర్తి చేసిన పనుల వాస్తవిక నివేదిక ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. త్వరలో సమగ్ర సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మి, సి.డి.పి.ఒలు, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్, రైస్ ని తక్షణమే అందజేయాలి : జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మిల్లర్లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ మాట్లాడుతూ...నాగర్ కర్నూలు జిల్లాలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే ప్రభుత్వానికి అప్పచెప్పాలని మిల్లర్లలను హెచ్చరించారు. వానకాలం 2023- 24 కు సంబంధించి,49048 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను ప్రభుత్వానికి చెల్లించగా, ఇంకనూ 41,458 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని చెల్లించవలసి ఉన్నదని తెలిపారు. మిల్లర్లకు ఎన్నిసార్లు హెచ్చరించినను,సీఎంఆర్ బియ్యం అప్పజెప్పడం లేదని కనుక మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. ముందుగా సీఎంఆర్ బియ్యం చెల్లించనీ మిల్లర్ పైనే చర్యలు ఉంటాయని తెలియజేశారు. క్రిమినల్ చర్యలతో పాటు ప్రాపర్టీని రికవరీ చేస్తామని, ష్యూరిటి లపై కూడా చర్యలుంటాయని,తెలియజేశారు. వీలైనంత తొందరగా సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పాలని మిల్లర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతా రామ రావు, డీఎస్ఒ స్వామీ కుమార్, డిస్ట్రిక్ట్ మేనేజర్ బాలరాజు, జిల్లా లోని మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## రీసెర్చ్ ఆర్టికల్ బుక్ రాయడం అభినందనీయం

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి






**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎంఎల్డి స్పార్క్ పేరుతో రీసెర్చ్ ఆర్టికల్ బుక్ రాయడం అభినందనీయమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో కళాశాల అధ్యాపక బృందం రూపొందించిన ఎంఎల్డి స్పార్క్ రీసెర్చ్ ఆర్టికల్ పుస్తకాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం క్రీడారంగంలో నైపుణ్య సాధించి వివిధ ప్రాంతాలలో నిర్వహించిన పోటిల్లో విజేతలుగా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ కళాశాలలో మహిళ వెయిటింగ్ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, వీరి సహకారంతో భవిష్యత్తుతో ఏ గ్రేడ్ సాధించి అటానమస్ కాలేజి గా మార్పుకు కృషి చేస్తామని తెలిపారు. నడిగడ్డ ప్రాంతం రాష్ట్రంలోనే వెనుకబాటుకు గురైన ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశములో జూనియర్ కళాశాలలు, గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల డిగ్రీ కళాశాల, పాలి టెక్ని కకళాశాల, నర్సింగ్ కళాశాల, మెడికల్ కళాశాల లు ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ఈ కళాశాల అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, అల్యూమినియం ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలూరు రామయ్య శెట్టి కురుమన్న, గంట రమేష్, వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757